క్లుప్తంగా

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల: బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో కాంగ్రెస్ దేవరుప్పుల మండల యువజన నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే ఇచ్చి సత్కరించారు. చిలుకూరి ఉమేశ్, ఆకుల సంతోశ్, చింత శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



బచ్చన్నపేట: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా ఆయనను బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఎంపీటీసీలు దూడల కనుకయ్య, కర్నాల వేణుగోపాల్, మాజీ సర్పంచ్‌లు గంగం సతీష్‌రెడ్డి, కొనేటి స్వామి, నాయకులు పాల్గొన్నారు.

'జంగా'ను కలిసిన..



చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు.. ఎంపీటీసీ మారేపల్లి లలితశ్యాంకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని టేకులగూడెంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగిరేలా మరింత కష్టపడాలని జంగా నాయకులకు సూచించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల ఎల్లయ్య, కర్నాల ఎడ్ల యాదగిరి, బత్తుల సూర్యనారాయణ, జక్కుల రాజయ్య, ఎడ్ల వెంకటయ్య, ఎడ్ల శ్రీనివాస్ ఉన్నారు.

డీసీపీని కలిసిన..

జనగామ రూరల్: జనగామ నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన రాజమహేంద్రను మంగళవారం సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు శంకర్, మహేందర్, రాజు, రంగయ్య, మోహన్, అశోక్, రమేష్, అలపతి, బిక్కు, విజమ్‌కుమార్, బీమ్‌సింగ్, సురేష్, లక్ష్మణ్, చంటి తదితరులు ఉన్నారు.

భద్రకాళిని దర్శించుకున్న అదనపు కలెక్టర్

హన్మకొండ కల్చరల్: వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అంతకుముందు అదనపు కలెక్టర్‌కు ఆలయ ఈఓ, ప్రధాన అర్చకులు ఆలయంలోకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకుడు శేషు అందజేశారు.

వాహన దొంగ అరెస్ట్

జనగామ రూరల్: తుఫాన్ వాహనాన్ని దొంగిలించిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 23వ తేదీన రాత్రి క్లోం గ్రామానికి చెందిన కొత్తపేట వెంకటేశం హైదరాబాద్ నుంచి వచ్చి తన తూఫాన్ వాహనాన్ని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదుట అడ్డా వద్ద పార్కు చేశాడు. అనంతరం గుర్తుతెలియని దొంగలు వాహనాన్ని చోరీ చేశారని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జనగామ సీఐ కేసు నమోదు చేసుకుని ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు మంగళవారం ఉదయం పెంబర్తి వై జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. హైదరాబాద్ గండిమైసమ్మ ప్రాంతానికి చెందిన పెద్దాపురం సుధాకర్ చోరీకి గురైన తుఫాన్ వాహనంతో వెళ్తుండగా పట్టుకొని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

డ్రెయినేజీలు శుభ్రం

సాక్షి ఎఫెక్ట్..

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో పారిశుద్ధ్య సమస్యతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'పడకేసిన పారిశుద్ధ్యం' శీర్షికన సాక్షి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు వెంటనే స్పందించారు. ఘన్‌పూర్‌లో ప్రత్యేక అధికారుల పాలన తో పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయని, డ్రెయినేజీలు లేక రోడ్డుపై మురుగునీరు పారుతున్నాయని, ఉన్న అరకొర డ్రెయినేజీలు శుభ్రానికి నోచుకోవడం లేదని ప్రజల కష్టాలపై వచ్చిన కథనంపై గ్రామ ప్రత్యేక అధికారి, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ఈఓ సత్యనారాయణ వెంటనే స్పందించారు. వారి ఆదేశాల మేరకు జీపీ పారిశుద్ధ్య సిబ్బంది గ్రామంలోని పలు వార్డుల్లో డ్రెయినేజీలను శుభ్రం చేశారు. జనావాసాల్లో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. దిగువ ప్రాంతంలో ఉన్న 15, 16వ వార్డుల్లో నెలకొన్న డ్రెయినేజీ సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని, నూతన డ్రెయినేజీల నిర్మాణం చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఈఓ సత్యనారాయణ తెలిపారు. కాగా, సాక్షి దినపత్రికలో కథనం రావడంతో పంచాయతీ అధికారులు పలు వార్డుల్లో డ్రెయినేజీలు, చెత్తకుప్పలను శుభ్రం చేయించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం తదితర పారిశుద్ధ్య పనులు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో పారిశుద్ధ్య సమస్యపై కథనాన్ని ప్రచురించి సమస్యను పరిష్కరించేలా చేసిన సాక్షికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



శుభ్రం చేసిన డ్రైయినేజీ



బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న పారిశుద్ధ్య కార్మికుడు

పేద విద్యార్థులను ప్రోత్సహించాలి

రఘునాథపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు దాతలు సాయం చేసి ప్రోత్సహించాలని మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భారత రవీందర్ కోరారు. 5ఈ సంస్థ ఫౌండర్ కేశిపెద్ది నర్సింహరాజు తన తల్లిదండ్రులు కేసిపెద్ది నారాయణరాజు–లక్ష్మి జ్ఞాపకార్థం మంగళవారం పాఠశాల విద్యార్థులకు 5ఈ నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భారత రవీందర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం కేసిపెద్ద నరసింహరాజు రూ.1 లక్ష భవిష్య నిధిని బ్యాంకులో డిపాజిట్ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, మాధవీలత, శ్రీనివాస్, సుజాత, సామాజిక కార్యకర్త గుగ్గిళ్ల రవీంకుమార్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో హెచ్‌ఎం రవీందర్

'నేడు కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికుల ధర్నా'



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు



మాట్లాడుతున్న జేఏసీ నాయకుడు శ్రీనివాస్

జనగామ: గ్రామ పంచాయతీ కార్మికల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నేడు(బుధవారం) కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ మండల అధ్యక్షుడు బలస్వ రాంచంద్రం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని జీపీ కార్మికులు ధర్నా కార్యాక్రమానికి భారీ సంఖ్యలో హాజరై, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. కాగా, ధర్నా కార్యక్రమానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ స్థానిక అధికారులకు వినతి పత్రం అందజేశారు.

ధర్నాకు తరలిరండి

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో భాగంగా నేడు (బుధవారం) కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు మండలం నుంచి అన్ని గ్రామాల పంచాయతీ ఉద్యోగులు తరలి రావాలని జేఏసీ నాయకుడు కొమురెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం నుంచి పంచాయతీ సిబ్బందికి విముక్తి కల్పించాలని కోరారు. ముఖ్యంగా 51 జీఓను వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారోబార్లు, లలిత, ప్రభాకర్, నాగయ్య, రాజు, శ్రీనివాస్, రాజిరెడ్డి, కిష్టయ్య, దయాకర్, బాల్‌రాజు, శ్యామల, బాబుగౌడ్, సురేష్, శేఖర్, అశోక్ పాల్గొన్నారు.

ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యానికి విఘాతం



మాట్లాడుతున్న పోరెడ్డి కిశోర్

జనగామ: కాంగ్రెస్ హయాంలో నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 50 ఏళ్ల క్రితం దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించి ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్ విమర్శించారు. మంగళవారం పట్టణంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1975జూన్ 25వ తేదీన తీసుకున్న నిర్ణయం రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా చేసిందన్నారు. కోట్లాది మంది ప్రజల ఆశీస్సులతో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వాన్ని పార్లమెంట్‌లో రాజ్యాంగ ప్రతులను చేతిలో పట్టుకొని చేస్తున్న హేళనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొంతం శ్రీనివాస్, ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్, సొడ రమేష్, దుబ్బ రాజశేఖర్, పిట్టల సత్యం, అంజిరెడ్డి, నరసింహారెడ్డి, చింతకింది సంతోష్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయండి

జనగామ రూరల్: పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తలపెట్టిన పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హృతిక్ సాయి కోరారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యులు కార్తీక్, నితీష్, వంశీ, హర్షవర్ధన్, మహేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ శిక్షణ తరగతులను..



జూలై 3,4వ తేదీల్లో జిల్లా కేంద్రంలో నిర్వహించే కేవీపీఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సంఘం కార్యాలయంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలు అవిష్కరించి మాట్లాడారు. కార్యకర్తలు శిక్షణ తరగుతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు దేవదానం, పల్లెర్ల లలిత, గడ్డం యాదగిరి, సంధ్య, సుమ పాల్గొన్నారు.

జూలై 4న దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

లింగాలఘణపురం: జనగామ పట్టణంలో జూలై 4వ తేదీన జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనగామ కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు బాల్దె మల్లేశం కోరారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ రైతాంగ పోరాట వీరుడి విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేసుకోవడం గర్వంగా ఉందని, మండలంలోని కురుమలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎంపీటీసీ భిక్షపతి, కురుమ సంఘం మండల అధ్యక్షుడు చంద్రమౌళి, వట్టిపల్లి సంపత్, నాయకులు ఉపేందర్, కృష్ణ, మధుసూదన్, మల్లేశం, శ్రీనివాసు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల అడ్డగింత



పనులను అడ్డుకుంటున్న గ్రామైఖ్య సంఘం మహిళలు

చిల్పూరు: మహిళా సంఘం భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించొద్దని మహిళలు సోమవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కోతి మాధవి, వడ్లకొండ రజిత, సూర్యోదయ, చంద్రోదయ మహిళా సంఘాల అధ్యక్షులు సాదం శైలజ, సాదం శ్రవణిలు మాట్లాడారు. కృష్ణాజీగూడెంలో మహిళా సంఘం భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు పిల్లర్ల గుంతలు తీస్తుంటే అడ్డుకున్నామని తెలిపారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొరిపెల్లి రాజహంస, సాదం సరిత, రాణి, స్వరూప, సాదం బీమయ్య, రాజేందర్, మల్లేషం, రాజమోహన్, రవీందర్, వడ్లకొండ యాదగిరి, గద్ద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న కిశోర్

బచ్చన్నపేట: గ్రామంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జీపీ కార్యదర్శి భరత్ కిశోర్ అన్నారు. మంగళవారం మండలంలోని బండనాగారం వీధుల్లో, ప్రభుత్వ పాఠశాలలో జీపీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు చెత్తను ఆరుబయట వేయకుండా జీపీ ట్రాక్టర్లలో వేయాలన్నారు. కారోబార్ ఎర్రోజు శ్రీనివాస్, సిబ్బంది మానెపల్లి బాల్‌రాజు, బూసరాజు శ్రీనివాస్, ఇజ్జగిరి కిష్టయ్య పాల్గొన్నారు.

నాగయ్య మృతి బాధాకరం



కొడకండ్ల: రామవరం గ్రామ పంచాయతీలో 30 ఏళ్లు కారోబార్‌గా పనిచేస్తున్న పసుపులేని నాగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని కారోబార్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి రాంచందర్ ఆవేదన వ్యక్తం చేశారు. నాగయ్య అంత్యక్రియలు మంగళవారం జరుగగా వారు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎంపీఓ ఇందిర కూడా నివాళులర్పించి దహన సంస్కారాల నిమిత్తం జీపీ నుంచి రూ. 10 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కారోబార్‌లు, సిబ్బంది అంత్యక్రియలకు హజరై నాగయ్యకు కన్నీటి వీడ్కోలు పలికారు.

ఆత్మహత్యాయత్నం ఘటనపై కలెక్టర్ స్పందించాలి

జఫర్‌గఢ్: కలెక్టరేట్‌లో రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై కలెక్టర్ వెంటనే స్పందించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య కోరారు. మండల కేంద్రంలో కాట భిక్షపతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన రైతు సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారసత్వంగా రావాల్సిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని సంబంధిత బాధితులకి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులు ధరిణి పోర్టల్‌తో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధరిణి పోర్టల్‌ను సవరించి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కలెక్టరేట్‌లో ఆత్మయత్యాయత్నానికి పాల్పడిన జనగామ మండలం పసరమడ్లకు చెందిన నిమ్మల నర్సింగారావు భూమి వివరాలు అధికారులు పరిశీలించి అతనికి దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ సమస్యలపై రైతులకు న్యాయం చేయని పక్షంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సంఘం మండల కార్యదర్శి యాకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వడ్లకొండ సుధాకర్, శంషొద్దీన్, నారాయణ, రాజయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమయ్య

వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

చిల్పూరు: చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రాల నడుమ స్వామివారి కల్యాణం, హోమం, అష్టదళ పాదపద్మారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈఓ భాగం లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన దాత మాలోత్ రాజు–శ్రవంతి దంపతులు పూలు, పండ్లు, వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝా అన్నప్రసాదం అందజేశారు.

ఉచిత వైద్యశిబిరం

లింగాలఘణపురం: మండల కేంద్రంలో మంగళవారం మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయగా ఎంపీటీసీ భిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా 260 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అంతేకాకుండా సీటీ, ఎంఆర్‌ఐ స్కాన్‌లు అవసరమున్న వారిని గుర్తించి ఉచితంగా తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. వైద్యులు నిహారిక, శ్రావ్య, ఫార్మసిస్టు భరత్, కాంప్ ఇన్‌చార్జ్ ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కుంభోజి ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మంద మల్లయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల సాయం మంగళవారం అందజేశారు. కుంభోజి శ్రీనివాస్, నరహరి, యాకయ్య, రాజమౌళి తదితరులు ఉన్నారు.

వర్గీకరణతోనే మాదిగలకు మేలు



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న అరూరి శ్రీనివాస్



జనగామ రూరల్: నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జఫర్‌గఢ్: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలు, మాదిగ ఉపకులాలకు మేలు జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ అరూరి శ్రీనివాస్ అన్నారు. వడ్డెగూడెంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ అనుబంధ సంఘాలతో ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో ఏళ్ల నుంచి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్గీకరణ అమలు విషయంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తుయన్నారు. మాదిగల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు వారి సంక్షేమాన్ని విస్మరించాయని అన్నారు. జూలై 7న వరంగల్‌లో నిర్వహించనున్న చలో వరంగల్ ఆత్మగౌరవ కవాతుకు మాదిగలు, మాదిగ ఉపకులాలకు చెందిన వారు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదాం, మారపల్లి బాబు, నవీన్, సుదర్శన్, కొంరయ్య, యాకయ్య, కొమురయ్య, బాబు, నాగరాజు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

జనగామ రూరల్: జూలై 7వ తేదీన వరంగల్‌లో నిర్వహించే ఛలో వరంగల్ ఆత్మగౌరవ కావాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని పెంబర్తిలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ, యూత్ కమిటీలను ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా శాగ పృథ్వీ, అధికార ప్రతినిధిగా పవన్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, ప్రధార కార్యదర్శిగా శ్రీధర్, కార్యదర్శులుగా రవి, చంద్రమౌళి, హరిబాబు, భానుచందర్ తదితరులు ఎన్నికయ్యారు.

బాలుడిని దూషించిన వారిపై కేసు నమోదు చేయాలి

రఘునాథపల్లి: జామకాయలు తెంపాడని ఓ బాలుడిని కులం పేరుతో దూషించిన మధుసూదన్ రెడ్డి, అతని కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డిలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నియోజకవర్గ అధ్యక్షుడు మొగ్గం కృష్ణం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కేసారం గ్రామంలో బ్యాగారి రాములు కుమారుడు యాదగిరి జామ కాయలు తెంపాడని విచక్షణారహితంగా దాడి చేసి, కులం పేరుతో దూషించారని, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసే వరకు యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, బహుజన సంఘాలు ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పసుల యాదగిరి, మల్లేశ్, శ్రీశైలం, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పసుల రాంమూర్తి

నిధుల లేమి.. ఆగిన బ్రిడ్జి నిర్మాణం

చిల్పూరు: మండలంలోని మారేపల్లిగూడెం నుంచి చిల్పూరుగుట్టకు వెళ్లే రోడ్డులో చిల్పూరువాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం నిధుల లేమితో అసంపూర్తిగా నిలిచి పోయింది. భారీ వర్షాలు పడితే ప్రత్యామ్నాయ రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. గత ఏడేళ్ల క్రితం భారీ వర్షాలకు వాగుపై ఉన్న బీటీ రోడ్డు కొట్టుక పోయింది. దాదాపు నెల రోజుల అనంతరం మట్టి రోడ్డు వేశారు. అప్పటి నుంచి కొట్టుకుపోయిన చోట ఎలాంటి పనులు చేపట్టని పీఆర్ అధికారులు 5 నెలల క్రితం రూ.13 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణ పనులకు టెండర్లు పిలిచారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు నిధులు సరిపడక అసంపూర్తిగా వదిలేశాడు. కాగా, అదనంగా బ్రిడ్జి నిర్మాణానికి మరో రూ.10లక్షల ఖర్చు అవుతుందని, ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే పూర్తిచేస్తామని పీఆర్ ఏఈ తెలిపారు.



నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులు